

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 388 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 7 ఏప్రిల్ 2025 | వెల : 4/-

# లబ్ధిదారులతో సీఎం రేవంత్ సహపంక్తి భోజనం

- సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేశారు సీఎం రేవంత్ రెడ్డి.
- 200 యూనిట్స్ ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయని ఆరా తీశారు సీఎం రేవంత్.
- భూరం శ్రీనివాసరావు అనే లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులతో కలిసి ఆయన భోజనం చేశారు
- ముందుగా రేవంత్ రెడ్డికి స్థానిక మహిళలు మంగళహారతులు ఇచ్చి ఇంట్లోకి ఆహ్వానించారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

జిల్లాలోని సారపాకలో సన్నబియ్యం లబ్ధిదారుల కుటుంబంతో కలిసి సహపంక్తి భోజనం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో పలు కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలు సహపంక్తి భోజనాలు చేస్తున్నారు. దీనిలో భాగంగా సారపాకలో రేవంత్ రెడ్డి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. లబ్ధిదారుడి కుటుంబం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయంటూ కుటుంబ సభ్యరాలు తులసమ్మను ఆరా తీశారు సీఎం. దొడ్డు బియ్యం పంపిణీ చేసినప్పుడు అసలు తీసుకునేందుకు ఆసక్తి చూపేవాళ్లం కాదని సీఎం రేవంత్ కు చెప్పిన తులసమ్మ.. ఇప్పుడు సన్నబియ్యం ఇవ్వడంతో కుటుంబానికి ఉపయోగంగా ఉంటుందని సంతోషం వ్యక్తం చేసింది. 200 యూనిట్స్ ఉచిత కరెంట్, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకాలు అందుతున్నాయని ఆరా తీశారు సీఎం రేవంత్. తమకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతో సంతోషకరంగా ఉందని తులసమ్మ - మిగతా3లో



## బ్రిజేష్ ట్రిబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతా

- గోదావరి, కృష్ణా జలాల వివాదంపై ఈనెల 15నుంచి విచారణ జరపనున్న నేపథ్యంలో న్యాయ బృందానికి పూర్తి సహకారం అందిస్తాం
- కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ గత నెలలో మూడు రోజుల పాటు విచారణ జరిపిన సంగతి తెలిసిందే.
- జల వివాదాలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కీలక సమీక్ష

హైదరాబాద్

జల వివాదాలపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ అధికారులు, సీనియర్ లాయర్లతో ఆయన చర్చించారు. గోదావరి, కృష్ణా జలాల వివాదంపై ఈనెల 15నుంచి విచారణ జరపనున్న నేపథ్యంలో న్యాయ బృందానికి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ఎదుట స్వయంగా హాజరవుతానని ఆయన చెప్పారు. కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు పంపిణీ చేయడంపై బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ గత నెలలో మూడు రోజుల పాటు విచారణ - మిగతా3లో

## కొందరు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటారు..



- స్టాలిన్‌కు మోదీ కౌంటర్
- కేంద్ర ప్రభుత్వం తమిళనాడుకు భారీగా నిధులు కేటాయిస్తోంది
- గతంతో పోలిస్తే మూడు రెట్లు ఎక్కువ నిధులు ఇచ్చాం
- రైల్వే ప్రాజెక్టులకు నిధులు గణనీయంగా పెంచాం"
- "తమిళనాడు అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

## సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎంఏ బేబీ



- ఎంఏ బేబీ పేరును పార్టీ కోఆర్డినేటర్ ప్రకాష్ కారత్ ప్రతిపాదించారు
- గత ఏడాది సెప్టెంబర్‌లో సీతారాం ఏచూరి మృతి అనంతరం ఆ పదవి ఖాళీగా ఉంది.
- నూతన ప్రధాన కార్యదర్శిగా కేరళ విద్యాశాఖ మాజీ మంత్రి ఎంఏ బేబీ ఎన్నిక
- మైనారిటీ కమ్యూనిటీ నుంచి సీపీఎం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన తొలి నేత బేబీనే కావడం విశేషం.

## మా పోరాటం ఇంకా ముగియలేదు

- కంచ గచ్చిబౌలి భూములపై కేటీఆర్ బహిరంగ లేఖ
- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు 400 ఎకరాల కంచె గచ్చిబౌలి అడవిని కాపాడేందుకు నిస్వార్థంగా, ఉదాత్తమైన లక్ష్యాలతో చేపట్టిన ఆందోళన అద్భుతం
- పర్యావరణం కోసం విద్యార్థులు చేస్తున్న పోరాటానికి కలిసి వచ్చిన ప్రతి ఒక్కరికీ కేటీఆర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు
- వందల రకాల జంతుజాలం, వృక్షజాతులతో ఉన్న ప్రాంతాన్ని కాపాడేందుకు, భవిష్యత్ తరాలకు అందించేందుకు విద్యార్థులు చేసిన పోరాటానికి దేశంలోని వివిధ రంగాల ప్రముఖులు కలిసి రావడం దీనికి నిదర్శనం

హైదరాబాద్

భవిష్యత్ తరాల కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు చేసిన అద్భుతమైన పోరాటంపై కాంగ్రెస్ ప్రభుత్వం అపవాదులు వేస్తూ, బెదిరింపులకు దిగుతున్న సందర్భంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విద్యార్థులకు, పర్యావరణ కార్యకర్తలకు, ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు - మిగతా3లో



## బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం

- బండి సంజయ్‌కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటర్
- దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా?
- మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల
- రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్.
- కాంగ్రెస్ పార్టీ అనేది జాతీయ పార్టీ. ఏదైనా సమిష్టి నిర్ణయాలు ఉంటాయి
- అసెంబ్లీ పార్లమెంట్ ఎమ్మెల్సీ ఎన్నికల వలె స్థానిక సంస్థలు ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బీజేపీ బిఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం
- ఒంటరిగా పోటీ చేసే దమ్ము లేకనే రహస్య మిత్రులు బిఆర్ఎస్ తో చీకటి ఒప్పందం.



హైదరాబాద్

కేంద్ర మంత్రి, ఎంపీ బండి సంజయ్ కు టీపీసీసీ స్ట్రాంగ్ కౌంటరిచ్చింది. నోటికొచ్చింది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని, బండి సంజయ్ ఖబర్దార్ అంటూ హెచ్చరించారు టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మేరకు మహేష్ కుమార్ గౌడ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.‘ దమ్ముంటే బీసీల 42 శాతం రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో చేర్చేలా చట్టబద్ధత కోసం ప్రధానిని ఒప్పించే దమ్ముందా? ఢిల్లీ పెద్దలకు భయపడే తెలంగాణ బిజెపి నేతలు బీసీల ధర్నాకు మొహం చాటేశారు. రాష్ట్ర అధ్యక్షుడిగా ఢిల్లీ పెద్దలకు గులాం గిరి చేసిన పనులు మర్చిపోయావా బండి సంజయ్. రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి చెప్పులు మోసిన చరిత్ర నీది నోటికొచ్చింది - మిగతా3లో



## కార్యకర్తలే మా పార్టీకి వెన్నెముక

- బీజేపీ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రధాని
- దేశ పురోగతికి, ‘వికసిత్ భారత్’ స్వప్నాన్ని సాకారం చేసుకునేందుకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాం
- దేశ ప్రజలు తమ పార్టీ సుపరిపాలన అజెండాను చూస్తున్నారు
- ఇటీవలి సంవత్సరాల్లో మేం సాధించిన విజయాల్లో ఇది ప్రతిబింబిస్తోంది
- లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నో విజయాలు సాధించాం

# గగన్ పహాడ్ బస్తీలో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** శ్రీరామనవమి వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి.అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం అందంగా అలంకరించిన దేవాలయాల్లో,చలువ పందిళ్లు వేసి,సీతారాముల కల్యాణ ఉత్సవాలను నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య, రాములవారు,సీతమ్మ మెడలో మాంగల్య ధారణ చేశారు. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని మైలార్ దేవులపల్లి డివిజన్ గగన్ పహాడ్ బస్తీలో ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో గ్రామస్థుల సహకారంతో ఘనంగా నిర్వహించారు.శ్రీ సీతారాముల కళ్యాణాన్న గగన్ పహాడ్ బస్తీ వాసులు చిత్రపల్లి జగదీశ్వర్ గౌడ్,పూల వెంకటేష్ దంపతులు నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకలు చూసేందుకు గగన్ పహాడ్ ప్రజలు తండోపతండాలుగా విచ్చేసి కళ్యాణాన్ని వీక్షించేందుకు తరలివచ్చి తిలకించారు. తదనంతరం వడపప్పు పానకాన్ని స్వీకరించారు. అనంతరం చిట్టి మురళీమోహన్ సహకారంతో చేపట్టిన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకట్ రెడ్డి,శీలం తిరుపతిరెడ్డి,సరికొండ వెంకటేష్ రాజు గౌడ్ సుధాకర్ రెడ్డి,శ్రీధర్ గౌడ్ సూర్ రెడ్డి సాయిరెడ్డి సూర్ రెడ్డి సంతోష్ రెడ్డిమోహన్ రెడ్డి,కరుణాకర్ రెడ్డి ఎల్. రాజు కిషోర్,ధనుంజయ రెడ్డి,వినయ్ రెడ్డి,ప్రసాద్,శశి రెడ్డి, పూల అజయ్, జగన్ సిద్దేశ్వర గౌడ్, శ్రీకాంత్ గౌడ్,అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మందమర్రి,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని భాజపా నాయకులు మందమర్రి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.భాజపా పట్టణ అధ్యక్షులు మార్త కుమారస్వామి అధ్యక్షతన పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు డివి దీక్షితులు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6వ తారీఖున ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు.దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న సబ్ కా సాత్ సబ్ కా విశ్వాస్ మంత్రాన్ని సహకారం చేసేందుకు పార్టీ కృషి చేస్తుందని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక మొత్తంలో సీట్లను కైవసం చేసుకుని సత్తా చాటుతుందని అన్నారు.ప్రపంచ దేశాలే భారత్ వైపు చూసేలా నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగుతుందన్నారు.బీజేపీ దేశం కోసం ధర్మం కోసం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో కార్యకర్తల సంఖ్యను పెంచి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్యాల రాయమల్లు,కట్ల తిరుపతి,రోడ్డ మోహన్,మండల నాయకులు బొడ్ల భూపతి,రంగు శ్రీనివాస్,కోలేటి శివ,కే.వినయ్, సప్పిడి నరేష్,పారిపెల్లి శ్రీనివాస్, పిల్లి శంకర్,ఎస్. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



**మంథని,ఏప్రిల్06(సూర్యరేఖ)** తెలంగాణ ఐటి పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి గాజులపల్లి గ్రామస్తులు క్షీరాభిషేకం నిర్వహించారు.ఆదివారం మంథని మండలం గ్రామం గాజులపల్లి లో సన్న బియ్యం పథకం ప్రజా పంపిణీ ద్వారా ప్రారంభమైన సందర్భంగా గ్రామస్తులు అందరు కలిసి మంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.లబ్ధిదారులు మాట్లాడుతూ..తెలంగాణ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆలోచన విధానం చాలా మంచిదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజులపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయరమణరావు



**పెద్దపల్లి,ఏప్రిల్06(సూర్యరేఖ)** శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని శాంతినగర్,శ్రీరామ్ నగర్ లోని రామాలయలల్లో శ్రీ సీత రామస్వామి వారి కళ్యాణ వేడుకలను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణంలో మాజీ ఎమ్మెల్యే

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు**



**మంథని,ఏప్రిల్06(సూర్యరేఖ)** శ్రీరామనవమి సందర్భంగా మంథని నియోజకవర్గంలోని ఆయా ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.మంథని మున్సిపల్ పరిధిలోని హనుమాన్‌నగర్ శ్రీరామ్ నగర్,మంథని మండలం మైదుపల్లి గ్రామంలో,ముత్తారం మండలం లక్కారం గ్రామంలో,రామగిరి మండలం రామయ్య పల్లె గ్రామాల్లోని హనుమాన్,కోదండ రామాలయాల్లో సీతారాముల కళ్యాణం వేదపండితులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని సీతారాముల కళ్యాణం తిలకించారు.

## కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

**రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**



**రామగుండం,ఏప్రిల్06(సూర్యరేఖ)**శ్రీరామనవమి మహోత్సవాన్ని పురస్కరించుకొని,గోదావరిఖని కోదండ రామాలయం ఘనంగా నిర్వహించబడిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ రాములవారి కళ్యాణోత్సవాన్ని ప్రత్యేకంగా నిర్వహించగా,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి మయమైన వాతావరణాన్ని సృష్టించారు.శ్రీ సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా వీక్షించిన భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..శ్రీరాముని జీవితం ధర్మ నిష్ఠకు ప్రతీకగా నిలుస్తుందని,నేటి యువత ఆ ఆదర్శాల ద్వారా స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి ఉత్సవాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.

## రాష్ట్రానికే తలమానికంగా మంచిర్యాల అభివృద్ధి

**మంచిర్యాలక్రైం :** మంచిర్యాల నియోజకవర్గాన్ని రా ష్ట్రానికే తలమానికంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసా గర్‌రావు అన్నారు. ఆదివారం మంచిర్యాల సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనం తరం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే 50కోట్లతో చేప ట్టిన ఆసుపత్రి పనులు పూర్తి చేశామన్నా రు. మరో 250 కోట్లు త్వరలోనే మంజూ రవుతాయన్నారు. మంచిర్యాల నియోజక వర్గాన్ని విద్య, వైద్య రంగాల్లో మారుతు న్న పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఆసుపత్రిని 2027 జూన్ కల్లా అందుబాటులోకి తెస్తామన్నా రు. ఐబీ చౌరస్తాలో అంబేద్కర్ పాత విగ్రహం ఉన్న చోట కొత్తగా 12ఫీట్ల ఎత్తుతో పార్లమెంట్ నమూనాపై అంబే ద్కర్ విగ్రహాన్ని, మహాప్రస్థానాన్ని ఈ నెల 14న ప్రారంభిస్తామని తెలిపారు. బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలను, నాయకుల ను ప్రజలు మర్చిపోయారన్నారు. అందు వల్లే బీజేపీ నాయకులు నియోజకవర్గం లోని దండేపల్లిలో చక్కర్లు కొడుతున్నార ని విమర్శించారు. రాముడి పేరు చెప్పి ఓట్లు అడగడం మానుకోవాలన్నారు. అయోధ్య నిర్మించిన ప్రాంతంలోనే ఓడిపోయినప్పటికీ బీజేపీ నాయకులకు బుద్ధి రావడం లేదన్నారు. మతం కాదు మానవత్వం ఉండాలని మతంకంటే మానవత్వమే గొప్పదన్నారు. అభివృద్ధి సంక్షేమాలనే తాను నమ్ముకు న్నానని ప్రజల రుణం తప్పకుండా తీర్చు కుంటానని తెలిపారు.

## అత్తాపూర్‌లో కన్నుల పండుగా శ్రీ సీతారాముల కల్యాణం..




**రాజేంద్రనగర్,ఏప్రిల్06(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ డివిజన్ గుమ్మకొండ కాలనీలోని శ్రీ వీరభద్ర శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను వేదమంత్రోచ్చరణలతో శ్రీ విశ్వనాథ శర్మ కరకములపై కన్నులపండుగగా జరిగింది.జై శ్రీ రామ్ నినాదాలతో ఊరంతా పావనమైందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ముందు రోజునుంచే ముస్తాబైన ఆలయాలు మామిడి తోరణాలతో కరెంటు బల్బులతో కొత్త రంగులను అద్దుకుని దేదీప్యమానంగా వెలిగిపోయిందని ఆలయ కమిటీ నిర్వాహకులు సత్యనారాయణ రెడ్డి వివరించారు.శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో దాదాపుగా ఐదు వేల మంది భక్తులు పాల్గొన్నారు. మహిళలు,పురుషులు,వృద్ధులు,చిన్నారులు ప్రతి ఒక్కరు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుమ్మకొండ జగన్ మోహన్ రెడ్డి,రాములు, పులిమామిడి,మధుసూదన్ రెడ్డి,బాల్ రెడ్డి,గిరి,నాగరాజు,హృదయ్,రాము యాదవ్,సాయి యాదవ్,అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మైలార్ దేవ్‌పల్లి డివిజన్ లో నిర్వహించిన శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. డివిజన్లోని మైలార్ దేవ్ పల్లి హనుమాన్ దేవాలయం,లక్ష్మీగూడ మల్లన్న దేవాలయం మధుబన్ కాలనీ,బొంబాయి కాలనీ, అరాంఘర్, పద్మశాలి పురం,పలుకాలనీ దేవాలయాల్లో నిర్వహించిన శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్రీ సీతారాముల వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం బలరామకృష్ణ భక్త భజన మండలి దేవాలయ సభ్యులు మల్లన్న,దేవాలయ కమిటీ సభ్యులు లక్ష్మిగూడ,ముఖ్య నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కళ్యాణ రాముని సీతా అమ్మవారి పెండ్లి





**భక్తిజనంతో కిక్కిరిసిపోయిన పాండవుల చెరువు దేవాలయం,,,**
**పురోహితుల అనురాగ భాష్యం పరశులయిన భక్తజనం,,**
**వేలాదిమందికి శ్రీరాముల సీతమ్మ వారి భోజన అన్న సమర్పణ,,,,**
**స్వామివారి కల్యాణానికి హాజరైన కాంటారెడ్డి తిరుపతిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్,టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతం రావు,,,,**

**రామాయంపేట,ఏప్రిల్06(సూర్య రేఖ)** లోకాభిరాముడు రఘు రాముడు అయోధ్య రాముడైనా సకల గుణపి రాముడు విశ్వానికి ప్రపంచానికి ఆదర్శమూర్తిగా నిలిచిన శ్రీరాముని నవమి సందర్భంగా రామాయంపేట మండలంలో రాయిలాపూర్ లక్ష్మాపూర్ తోనిగండ్ల అక్కన్నపేట నిజాంపేట మండలం కల్వకుంట చలిమేడగ్రామాల్లో అత్యంత వైభవంగా భక్తజనం శ్రీరాముల వారి సీతమ్మ వారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు.పాండవుల చెరువు కట్టపై వెలసిన కళ్యాణ రాముని దేవాలయంలో అత్యంత భక్తిశ్రద్ధలతో వేలాది మంది భక్తులు కిక్కిరిసిన దేవాలయ సమూహంలో పురోహితుల అనురాగ భాష్యం కనుల విందుగా శ్రీరాముని పెళ్లి మనోహరంగా జరిగింది.స్వామివారికి గంటసేపు మేళతాళాలతో పెండ్లి తంతులతో వైభవంగా భక్తుల మధ్య కళ్యాణం నిర్వహించారు.అత్యధిక సంఖ్యలో హాజరైన భక్తజనం ఎండ వేడిమి కూడా లెక్కచేయక స్వామివారి కల్యాణాన్ని కనులవిందు గా అస్వాదించారు.వేల మందికి ప్రసాద వితరణ తో పాటు భోజన అన్న వితరణ సమర్పణ జరిగింది.అన్న సమర్పణలో వేలాదిమంది ప్రజలు పాల్గొని భోజనాలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమానికి రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ తో పాటు టిపిసిసి కార్యదర్శి కాంటారెడ్డి, తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్ర గౌడ్ నాయకులు పాల్గొన్నారు. పురోహితులు ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు.ఆనవాయితీగా వస్తున్న మెదక్ రాములు కుటుంబం నుంచి ఆయన కుమారుడు వేణు దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రములు సమర్పించడం జరిగింది.ఆనందోత్సవాల మధ్య శ్రీరామ నవమి కార్యక్రమాలు జరగడం పట్టణంలోని ప్రజలు శ్రీరాముని కళ్యాణ మహోత్సవం గురించి మాట్లాడుకోవడం కనిపించింది.

## శ్రీరాముడు ధర్మ పాలన చేయడంలో ఆదర్శం..

**అత్తాపూర్‌లో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు**
**కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు.రాంబాగ్‌శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో కన్నుల పండుగగా జరిగిన వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వనం శ్రీరామ్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి కళ్యాణ మహోత్సవంలో పాలుపంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...శ్రీరాముడు ధర్మ పాలన చేశాడని, ధర్మ మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని రాజ్యాన్ని పరిపాలించడని తెలిపారు. ధర్మ పాలన కోసం లంకపై యుద్ధం చేసి రావణున్ని సవరించాడని అన్నారు.నేడు శ్రీ రామ నవమి జరుపుకుంటున్నామని,ధర్మ మార్గాన నడిచేందుకు మనం అందరం శక్తిని ఇవ్వాలని శ్రీ రాముణ్ణి ప్రార్థించాలన్నారు.శ్రీ రామ చంద్ర భక్త సమాజం రాంబాగ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వేలాది సంఖ్యలో భక్తులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవం



**చేగుంట,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** చేగుంట మండల కేంద్రంలోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఆదివారం పేద పండితులు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో అయిత చంద్రమౌళి అయిత పరంజ్యోతి కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సీతారాముల వారి కళ్యాణంతో పాటు ఓడిబియ్యం,హోమం నిర్వహించారు. భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు,తుమ్మ లక్ష్మణ్, ముత్యాలు నరేష్, పూర్ణచందర్,మహేష్,కట్ట సీను,వంజరి శీను,దివాకర్ సుధాకర్, మ్యాకల రవి, మేకల శ్రీను,రాజు,మహేష్ సురేష్ స్టాలిన్ నర్సింలు, వడ్ల నవీన్, వెంకటి,సోమ వెంకటి,సోమ సత్యనారాయణ,నర్సింలు,నల్ల పోచయ్య, నరసింహులు,రాములు,ప్రవీణ్,నంగునూరు శీను,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సార్ల ఎల్లయ్య స్మారక క్రికెట్ పోటీలు

**విజేతలకు బహుమతులు ప్రధానం**



**రామకృష్ణాపూర్,ఏప్రిల్06(సూర్య రేఖ)** దివంగత సార్ల ఎల్లయ్య స్మారక క్రికెట్ పోటీలను రామకృష్ణాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డులో వారి కుటుంబ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రామకృష్ణాపూర్ (వి) మైదానంలో ముందుగా ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం క్రికెట్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో పట్టణానికి చెందిన కపిల్ టీం,ప్రశాంత్ టీం,శేఖర్ టీం,వినోద్ టీం,హర్ష టీంలు పాల్గొనగా,ఐపిఎల్ తరహాలో హోరాహోరీగా జరిగిన పోటీల్లో శేఖర్ టీంపై ప్రశాంత్ టీం విజయం సాధించింది.విజేతగా నిలిచిన ప్రశాంత్ టీం 5వేల రూపాయలు నగదుతో పాటు మెమొంటో అందించగా,రన్నర్ గా నిలిచిన శేఖర్ టీంకు 2 వేలు నగదు మెమోంటో అందజేసి,మిగతా టీం కెప్టెన్ లకు మెమోంటోలు అందచేశారు.విజేతలకు ఏకలవ్య ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ఎరుకల సంఘం ప్రధాన కార్యదర్శి, నిర్వాహకులు సార్ల మల్లమ్మ, సమ్మక్క, రాజమల్లు, సమ్మయ్య, కుమార్, యువకులు పాల్గొన్నారు.

# శ్రీ రాముడు ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** శ్రీ రామనవమి వేడుకలను పురస్కరించుకొని సీతా రామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి యువ నాయకుడు రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పలు కాలనీలలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షించి సీతారామచంద్ర స్వామి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా వివిధ కాలనీల దేవాలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున కార్తీక్ రెడ్డికి స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...శ్రీ సీతారాముళ్ళ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్నారు. ధర్మానికి,నీతికి, విలువలకు, సుపరిపాలనకు నిలువుటద్దం శ్రీ రాముడన్నారు.ఆ జగదాబి రాముడి అనుగ్రహంతో ప్రజలంతా కష్టాలు తొలిగి, ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ కురుమ ఎన్.రాము యాదవ్,మైసిరెడ్డి,రాజేష్ యాదవ్ రాజు,అరుణ్ ముదిరాజ్,సురేష్ ముదిరాజ్, మహేష్, ఈశ్వర్, వెంకటేష్,ఉప్పల్ శీను, జగన్, శంకర్, సురేష్, గోపాల్ నాయక్,సోమ సందీప్ రవి కిషోర్, రాజ్ కుమార్,కార్తీక్ ముదిరాజ్ భాస్కర్,సునీల్,రామకృష్ణ,నరేష్, మల్లేష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ అమ్మపల్లి దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్







**శంషాబాద్,ఏప్రిల్06** శ్రీ రామ నవమి పర్వది నాన్ని పురస్కరించుకొని శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు.శంషాబాద్ మండల్ పరిధిలోని నర్కుడ అమ్మపల్లి దేవాలయంలో ప్రముఖ,ప్రాచీన రామాలయంలో జరిగిన సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్‌గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్వామి వారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు,తలంబ్రాలు సమర్పించారు.ఈ సందర్భం గా టి.ప్రకాష్‌గౌడ్ మాట్లాడుతూ..ఈ ప్రత్యేకమైన శ్రీ రామనవమి శ్రీరాముని అనుగ్రహంతో అందరి జీవితంలో కొత్త వెలుగు నిండాలని,అన్నింటా వస్తున్న సమస్యలు తొలగిపోవాలని కోరుకున్నట్లు తెలిపారు.పుణ్య దంపతులైన సీతారాముల శుభాశీస్సులతో మనందరి మనసుల్లో ఎప్పుడూ ప్రేమ,కరుణలతో నిండి,మంచి నడవడికలతో సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ఆదర్శప్రాయంగా నిలవాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

# అంగరంగ వైభవంగా రాములోరి లగ్గం





హాజరైన సీపి అంబర్ కిషోర్ ఝా,ఎమ్మెల్యే వివేక్

**మందమర్రి,ఏప్రిల్06(సూర్యరేఖ)** శ్రీరామనవమి సందర్భంగా మందమర్రి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయ సమీపంలోని మిథిల ప్రాంగణంలో భక్తుల జయ జయధ్వానాల నడుమ ఆదివారం అభిజిత్ సుముహూర్తమున శ్రీ సీతారాముల కళ్యాణ క్రతువును వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పంచముఖి హనుమాన్ ఆలయం ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ తంతులో సీతమ్మకు చింతాకు పథకం రామయ్యకు పచ్చలహారంతో అలంకరించారు. విష్ణు స్వరూపుడైన శ్రీరామునికి,శ్రీ మహాలక్ష్మి ప్రతిరూపమైన సీతమ్మనిచ్చి కన్యాదానం నిర్వహించారు.వేదమంత్రాల మధ్య జగదభి రాముడు సీతమ్మకు మంగళ సూత్రధారణ చేశాడు.కళ్యాణాన్ని తిలకించేందుకు తండోప తండాలుగా భక్తులు తరలిరావడంతో మిథిలా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.కన్నుల పండుగగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా,చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామిలకు వేదమంత్రాల నడుమ ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా



స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయం రజతోత్సవముల శుభ ఆహ్వాన పత్రికను పూజరులతో కలిసి సీపీ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా ఆవిష్కరించారు.కళ్యాణం అనంతరం ఐదు వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ వేడుకలో ఏరియా జిఎం జి దేవేందర్,మాజీ మంత్రి బోడ జనార్ధన్, భాజపా జిల్లా నియోజక వర్గ అధ్యక్షులు వెంకటేశ్వర్ గౌడ్, భాజపా చెన్నూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ దుర్గం అశోక్ తదితరులు దేవతామూర్తులను దర్శించుకు న్నారు. ఈ వేడుకలో సీఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో ఎస్సై రాజశేఖర్ సారథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.స్కౌట్స్ అండ్ గైడ్స్ టీం పంచముఖి సభ్యులు,హనుమాన్ మాలధారన స్వాములు భక్తులకు సేవలందించారు.

## అక్రమ ఇసుక రవాణాదారుల పద్ధతులు మార్చుకోండి

**ఎఫ్ఆర్‌వో శ్రీనివాస్**

**అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదు**

**ఫారెస్ట్ అధికారులపై ఎవరైనా తిరగబడితే అటెంప్ట్ టు మర్డర్ కేస్ కింద కేసు నమోదు చేస్తాం**

**ఎంతటి వారైనా అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఏప్రిల్06(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కేంద్రంలో నిజాయితీగల ఫారెస్ట్ అధికారులు తమ కర్తవ్యాన్ని నిజాయితీగా,నిర్భయంగా నిర్వహిస్తున్నందువల్ల 90 శాతం అక్రమ కలప రవాణా,అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోగలుగుతున్నారు. నిజాయితీ గల ఫారెస్ట్ అధికారుల చట్టరీత్య చర్యలకు తట్టుకోలేక అక్రమ సిమెంట్ ఇటుక బట్టీలు మండల కేంద్రంలోని శాశ్వతంగా మూసుకున్నారు.అధికారుల కర్తవ్యానికి స్థానిక ప్రజలు మెచ్చుకుంటున్నారు. అధికారులు అంటే ఇలా ఉండాలి,ఇలాంటి అధికారులు పోలీసు,రెవెన్యూ శాఖలలో ఉంటే సమాజం ఇంకా బాగుపడుతుందని కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఓ వైపు అక్రమాలను అడ్డుకుంటుంటే ఎక్కడో చోట కొంతమంది అధికారుల కళ్ళుగప్పి రాత్రి పెట్రోలింగ్ నిర్వహించి ప్రొద్దున సమయంలో అధికారులు నిద్రలో ఉంటారన్న ప్లాన్ ప్రకారం ఇసుక ఆక్రమాదారులు ప్రొద్దున 6 గంటల నుండి ఏడు గంటల,మిట్ట మధ్యాహ్నం సమయంలో అక్కడక్కడ కొంతవరకు అక్రమాలకు పాల్పడుతున్నారు.ప్లాంట్లలో ఇసుక వేసి అధికారులకు ఏర్పడకుండా సిమెంట్ యాస్(బూడిద) అధికారులు గుర్తుపట్టకుండా దాంట్లో కలిపేస్తున్నట్లు సమాచారం.ఇప్పటికైనా పొట్టి గూడెం,టీజీ పల్లె,కలమడుగు ప్రాంతం నుండి కొంతమంది అధికారుల కళ్ళు కప్పి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. అలాంటి వారు ఎంతటి వారైనా ఏ పార్టీకి చెందిన వారైనా చట్టరీత్యా చార్యలు తప్పవని ఇంధన్ పెల్లి ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ తెలిపారు.

**అక్రమార్కులను అడ్డుకుంటే దాడులా..?**

రెండు రోజుల క్రితం ఇంజన్ పెల్లి వాగు నుంచి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వ్యక్తిని,ఆ వాహనాన్ని ఓ లేడీ బీట్ ఆఫీసర్ తమ ఉన్నత అధికారుల అనుమతితో కర్తవ్యపరంగా అడ్డుకున్నారు.అక్రమ ఇసుక రవాణాదారుడు ఆ లేడీ బీట్ ఆఫీసర్ పై నానా బూతులు తిడుతూ బీట్ ఆఫీసర్ భర్తపై సైతం చేయి చేసుకున్నాడని,రాజకీయ పార్టీల పేరు చెబుతూ అక్రమాలకు పాల్పడడమే కాకుండా డ్యూటీలో ఉన్నటువంటి అధికారులపై చేయి చేసుకుంటే అతనిపై కేసు పెట్టి చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని వారిపై అటెంప్ట్ టు మర్డర్ కేస్,రౌడీ షీట్ కేసులను పెట్టించి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.అక్రమ ఇసుక,కలప రవాణకు పాల్పడిన అధికారులపై తిరగబడిన చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## మోడీని బలపర్చండి-దేశాన్ని కాపాడండి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి**



**బెల్లంపల్లి,ఏప్రిల్06(సూర్య రేఖ)** దేశం అన్ని రంగాల్లో విశేష అభివృద్ధి సాధించడానికి,దేశ ప్రజల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపర్చాలని,తద్వారా దేశాన్ని కాపాడుకోవచ్చని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.ఆదివారం బిజెపి 46 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి,లంబాడితండాలో అజ్మీరా శ్రీనివాస్ పార్టీ పతాకాలను ఎగుర వేశారు.ఈ కార్యక్రమాలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు,బిజెపి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వారం రోజుల పాటు బిజెపి వారోత్సవాలు ప్రతి ఊరిలో జరపాలని అన్నారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీని తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి తేవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి గోవర్ధన్,అసెంబ్లీ కన్వీనర్ సంతోష్,పట్టణ అధ్యక్షురాలు కళ్యాణి,సీనియర్ నాయకులు కేశవరెడ్డి,శ్రీనివాస్,శ్రావణ్ కుమార్,నర్సింగ్,మోహన్,మద్దెర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నారద సురేందర్రావు ప్రతిభారాణి స్మారకర్థం చలివేంద్రం ప్రారంభం

**రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు**



**గోదావరిఖని,ఏప్రిల్06 (సూర్యరేఖ)** పట్టణంలోని స్థానిక రమేష్ నగర్ చౌరస్తాలో గల ఆటో స్టాండ్ వద్ద నారద సురేందర్రావు ప్రతిభ రాణి స్మారకార్థం చలివేంద్రాన్ని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం చల్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నారదాసు సురేందర్ రావు కుమారులు, రమేష్ నగర్ ఆటో యూనియన్ సభ్యులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం





**శ్రీరామ నవమి కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్**

**బెల్లంపల్లి,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం వేడుకలు బెల్లంపల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి.ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి,దేవాదయశాఖ, అధికారులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు.సీతారాముల కల్యాణ వేడుకలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రత్యక్షంగా వీక్షించారు.బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ సీతారాముల వారికి మొక్కులు చెల్లించుకొని నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా,పాడిపంటలతో,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నాను.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని ఆశీర్వది, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ పుణ్య దంపతుల సీతారాముల దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు.అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజలు, అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు,కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# ఉప్పల్ లో ఘనంగా భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణింద్ర**

**ఉప్పల్,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఉప్పల్ డివిజన్ బీజేపీ పార్టీ అధ్యక్షులు మార్నేని ఫణింద్ర ఆధ్వర్యంలో స్కైవాక్ పక్కన రాఘవేంద్ర కాలనీలో ఉప్పల్ డివిజన్ భారత్ జనతా పార్టీ, బీజేవైఎం,మహిళా నాయకులు పార్టీ అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.పార్టీ డివిజన్ అధ్యక్షుడు మార్నేని ఫణింద్ర మాట్లాడుతూ...ఏప్రిల్ 6 1980లో ఏర్పడిన భారతీయ జనతా పార్టీ గడిచిన 45 సంవత్సరాలలో ఎంతో మంది బిజెపి సీనియర్ నాయకులు వారి భుజస్కందాల మీద పార్టీ జెండా మోసి పార్టీని పటిష్ట పరచడం జరిగింది. వారి ఆలోచన విధానాన్ని మనం ఆచరణలో పెట్టి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా మనమందరం అడుగు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి,మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రేవెల్లి రాజు,తీగ విఠల్ రావు ముదిరాజ్,బింగి దశరథ్ గౌడ్, జాజుల నాగేష్ గౌడ్,బలవంత చారి,శ్రీధర్ గుప్తా,ఈగ లక్ష్మణ్, పంజాల శ్రవణ్ గౌడ్, హనుమంత్ రెడ్డి,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి, మేకల దయా సాగర్ రెడ్డి, నామ అనిత,మద్దెల పద్మ,శ్రీనివాస్ ముదిరాజ్, ఆకుల రిషికేష్, అడుగు రమేష్, దువ్వాళ రమేష్, బన్నీ శ్రీనివాస్, బూత్కూర్ రాముగౌడ్,సతీష్ గౌడ్, స్వామిగౌడ్, రాజుచారి దయాకర్ రెడ్డి,బందుల వెంకటేష్, రాహుల్, సునీల్, రవికాంత్, శారద, ప్రభబాలమణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మల్లాపూర్,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ లో బిజెపి 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.మల్లాపూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మల్లాపూర్ మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు, మల్లాపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు శైలేష్ రెడ్డి,లు హాజరై మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీ జనప్రియ బస్టాప్ వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దేశమే ముందు, దేహమైన, కుటుంబమైనా ఆ తర్వాతే అనే సిద్ధాంతం, అంత్యోదయ లక్ష్యంతో,వికసిత్ భారత్ ధ్యేయంగా, జాతీయ వాద భావనలతో,జాతీయ సమైకృత పట్ల నిబద్ధతతో,ప్రగతిశీల దృక్పథంతో, ప్రజాస్వామ్య పద్ధతులతో లౌకిక వాదాన్ని అలంబనగా చేసుకొని, రాజ్యాంగ స్ఫూర్తిని అండగా మలుచుకుని,విలువలతో కూడిన రాజకీయాలతో సుపరిపాలన అందిస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ అవతరించిందన్నారు. భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, మండల ప్రజల అందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాధవి, సుజాత, సబితా,శ్రీకాంత్ రెడ్డి ముత్యంరెడ్డి,సతీష్ గౌడ్,శ్రీశైలం, కిరణ్ రెడ్డి,యాదగిరి చారీ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముగిసిన పాదయాత్ర..

**సగర బంధువులకు సన్మానం..**

**తెలంగాణ రాష్ట్ర సగర యువజన అధ్యక్షులు మర్క సురేష్ సగర..**





**రామాయంపేట,ఏప్రిల్06 (సూర్యరేఖ)** తొమ్మిదవ రోజు పాదయాత్ర ముగించుకొని రాత్రి భద్రాద్రి జిల్లా పాల్వంచలో అయ్యప్ప స్వామి దేవాలలో రాత్రి స్టే చేశారు.పాల్వంచ సగర బంధువులు దేవాలయం పాదయాత్రని ప్రోత్సహిస్తు శాలువాతో సత్కారించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యులు ఆవుల నారాయణమ్మ సగర,పాల్వంచ కోశధికారి ఆవుల మహేశ్వరి సగర, ఆవుల పార్వతి సగర, ఆవుల లక్ష్మి దేవమ్మ సగర,ఆవుల సువర్ణ సగర, గుంటి జయలక్ష్మమ్మ సగర,ఆవుల నిరంజన్ సగర, ఆవుల సత్యం సగర, సగర బంధువులు కలిశారు.

## త్రిష్ల జ్యూవెలరీ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**పాల్గొన్న కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్**




**ఉప్పల్,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** మీర్పేట్ హెచ్ బికాలనీ డివిజన్ వసుంధర కాలేజ్ ఎదురుగా నూతనంగా నెలకొల్పిన త్రిష్ల జ్యూవెలరీ షాప్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి,లతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు యజమాని అనిల్ జైన్ కి మంచి లాభాలతో వ్యాపారం సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్వాడి సంఘం అధ్యక్షులు కైలాష్ శర్మ,మాజీ కార్పొరేటర్ అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి,చారి,బాలయ్యగౌడ్,నవీన్ గౌడ్,పూస రమేష్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు..




**రామాయంపేట,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** రామయంపేట మండలంలో అన్ని గ్రామాల్లో శ్రీరామ నవమిని ఆదివారం భక్తులు ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రహాలను ఊరేగింపుగా నిర్వహించి రామాలయం,హనుమాన్ దేవాలయాలు వద్దకు చేరుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం నిర్వహించారు. రామాయంపేట మండలం దామరచెరువు హనుమాన్ దేవాలయం వద్ద శ్రీ సీతారాముల కళ్యాణాన్ని పాకాల కవిత–అమరేందర్రావు దంపతులు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అన్నదానం కార్యక్రమం చేపట్టి భక్తిశ్రద్ధలతో సీతారాములు విగ్రహాల ఊరేగింపు వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాకాల రమాదేవి–శ్రీధర్ రావు,పాకాల శ్రీలత–చంద్రశేఖర రావు దంపతులు పాల్గొన్నారు.అలాగే ప్రగతి ధర్మారం గ్రామంలోని రామాలయంలో జరుగుతున్న శ్రీరామనవమి వేడుకల్లో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సీతారాముల కల్యాణోత్సవాలకు హాజరైన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీరామా నవమిని పురస్కరించుకొని ఆదివారం జరిగిన సీతారాముల కల్యాణోత్సవాలకు ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఉప్పల్ డివిజన్ చిల్కానగర్ డివిజన్ లోని ఆలయాలు, కాలనీలలో వైభవంగా జరిగిన స్వామివారి కల్యాణోత్సవంలో రజితాపరమేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉప్పల్ డివిజన్‌లోని కురుమనగర్, న్యూశాంతినగర్,న్యూవిజయపురి కాలనీ, లక్ష్మీనారాయణ కాలనీ,టీవీ కాలనీ,ఎన్జీఆర్ఐ అభయాంజనేయ స్వామి దేవాలయం,ధర్మపురి కాలనీలోని సాయి బాబా దేవాలయం, బీరప్పగడ్డలోని రామచంద్ర స్వామి దేవాలయం, గణేష్ నగర్,కణిగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం, శేషసాయినగర్,ఉప్పల్ భరత్ నగర్‌లోని హనుమాన్ దేవాలయంలో జరిగిన సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలకు రజితాపరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు, ఆలయ కమిటీ ప్రతినిధులతో కలిసి స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సల్ల ప్రభాకర్ రెడ్డి,సుంకు శేఖర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,పూజారి హనుమంత్, రాఘవేందర్ గుప్తా,బజారు నవీన్ గౌడ్, ముత్యంగారి రామ్,లక్ష్మణ్,నక్క మల్లేష్ గౌడ్, రంగుల శేఖర్,నక్క వంశీ, శివ, పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సాయి ట్యుటోరియల్ 15వ వార్షికోత్సవం









**విధ్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయి.**

**ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**నామమాత్రం రుసుముతో నాణ్యమైన విధ్యను అందిస్తున్నాం.భానుగౌడ్**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** విధ్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు బోధన,శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో జరిగిన శ్రీ సాయి ట్యుటోరియల్ 15వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారికి దిశా నిర్దేశం చేస్తూ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇలాంటి శిక్షణ సంస్థలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ప్రధానంగా మైలార్ దేవుపల్లి డివిజన్ పరిధిలో అత్యధికంగా పేదలు ఉండే బాబుల్ రెడ్డినగర్,బృందావన్ కాలనీ, మైలార్ దేవుపల్లి ప్రాంతాలకు చెందిన విద్యార్థులు శ్రీ సాయి ట్యుటోరియల్ లో శిక్షణ పొంది రాణిస్తున్నారని అన్నారు.నామ మాత్రం ఫీజులు తీసుకుంటూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం ఎంతో సంతోషకరమని శ్రీ సాయి ట్యుటోరియల్ యాజమాన్యాని అభినందించారు. నేటి సమాజంలో కొందరు ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలు నడుపుతున్నారని విధ్యను సేవా మార్గంలో నడపాలని సూచించారు.డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులకు దీటుగా ప్రభుత్వ,చిన్న చిన్న ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు రాణిస్తున్నారని...అందుకు శ్రీ సాయి ట్యుటోరియల్ లాంటి శిక్షణ,బోధన సంస్థలో రాణిస్తున్న విద్యార్థులే నిదర్శనమని అన్నారు.అది నా డివిజన్లో ఉండడం ఎంతో సంతోషకరమని అన్నారు.పేద విద్యార్థులకు చేయూతనిచ్చే విద్యాసంస్థలకు ప్రజా ప్రతినిధులుగా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని సూచించారు.అంతకు ముందు శ్రీ సాయి ట్యుటోరియల్ యజమాని భానుగౌడ్,ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలను వేదికపైకి ఆహ్వానించి శాలువాలతో సన్మానించారు.అనంతరం విద్యార్థుల చేత పలు సంస్కృత కార్యక్రమాలు



నిర్వహించారు. విద్యార్థులు పాటలు పాడుతూ. ఆటలాడుతూ. వివిధ వేషధారణతో తల్లిదండ్రుల తోపాటు అతిథులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్యుటోరియల్ సిబ్బందితో పాటు కాంగ్రేస్ నాయకులు టి.ప్రేమగౌడ్, గట్టయ్య, ధనుంజయ్, బీఆర్ఎస్ యువ నాయకులు రాము యాదవ్, బీజేపీ నాయకులు రావుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేటలో ఘనంగా శ్రీరామ జయంతి వేడుకలు..

**బైక్ ర్యాలీ నిర్వహించిన సగర సంగం యువకులు..**

**రామాయంపేట,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీరామ నవమి పండగ పురస్కరించుకొని రామాయం పేట మండలం అక్కన్నపేట గ్రామంలో సగర సంఘం,సగర యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అక్కన్నపేట రైల్వే గేట్ చౌరస్తాలో శ్రీరాముడి జెండా ఆవిష్కరించుకొని అక్కన్నపేట గ్రామం పురవీధుల్లో యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సగర యువజన సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ సాగర్ మెదక్ జిల్లా యువజన విభాగం కార్యదర్శి చింటూ (శ్రీకాంత్) సాగర్,గ్రామ కమిటీ సభ్యులు కృష్ణ సాగర్,నవీన్ సాగర్,రమేష్ సాగర్,



పనికర్ సాగర్, రామచంద్రం,నర్సింలు, యువజన సంఘం నాయకులు శ్రీనుసాగర్, పవన్ సాగర్, రవిసాగర్, నాగరాజు, మల్లేశం, రఘుపతి సాగర్,ప్రశాంత్ సాగర్,సురేష్ సాగర్, వేణుసాగర్, సాయి సాగర్,రంజిత్ సాగర్,నిఖిల్ సాగర్,రాజు సాగర్,క్రాంతిసాగర్,రాజేష్ సాగర్, దినేష్ సాగర్, భారత్ సాగర్,సగర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## రాములోరికి పరమేశ్వర్‌రెడ్డి ప్రత్యేక పూజలు..





**కాప్రా,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి సీతారాముల స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివార్ల విగ్రహాల ప్రదానం కాప్రా సర్కిల్ హౌసింగ్ బోర్డులోని క్రిష్ణానగర్‌కు చెందిన కాంగ్రెస్ నేత ఉదయ్ శ్రీ మైసమ్మ,పోచమ్మ, నాగదేవతల ఆలయానికి సీతారాముల ఆంజనేయ స్వామి విగ్రహాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ ఇంట్లో జరిగిన స్వామివార్ల ప్రత్యేక పూజలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యుడు పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## మల్లాపూర్ కురుమ సంఘం అధ్యక్షులుగా బెల్లం బక్కయ్య



**ఉప్పల్,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** మల్లాపూర్ కురుమ సంఘం ఎన్నికలు ఆదివారం బ్యాలెట్ ద్వారా ఎన్నుకోవడం జరిగింది. బెల్లం బక్కయ్య అధ్యక్షునిగా భారీ మెజార్టీతో గెలుపొందారు. 195 ఓట్లు రాగా సమీప అభ్యర్థి బండి లింగంకు 81 ఓట్లు వచ్చాయి. చిన్నంగి రాజు 34 ఓట్లు వచ్చాయి. 114 ఓట్ల భారీ మెజారిటీతో బక్కయ్య విజయం సాధించారు. ఎన్నికల అధికారి ఎల్లేందర్, సుర్ణం రాజేష్,గొరిగే మల్లేష్,నాగ మల్లేష్, కంది రాము,కంది రాములు,చిగుళ్ల మల్లేష్,కొమరయ్య రాజు సమక్షంలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగాయి. అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బెల్లం బక్కయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన బెల్లం బక్కయ్య మాట్లాడుతూ...మల్లాపూర్ కురుమ సంఘం అభివృద్ధి కోసం శాయా శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.సంఘ సభ్యులందరినీ కలుపుకుపోయే ముందుకు వెళ్తానని పేర్కొన్నారు.తను ఎన్నుకున్న కురుమ సంఘం ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాములోరి సన్నిధిలో మాజీ మున్సిపల్ చైర్మన్ పూజలు..





**రామాయంపేట,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** శ్రీరామనవని పురస్కరించుకొని రామాయంపేటలో పాండ చెరువు కట్ట వద్ద కళ్యాణ రామచంద్ర ఆలయంలో జితేందర్ గౌడ్,బాదే చంద్రం,లు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీరామనవమిని సందర్భంగా ఆదివారం రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం ఆలయంలో పురోహితులు వేద మంత్రోచ్చరణల నడుమ రాములోరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్లె జితేందర్ గౌడ్, భాదే చంద్రం,నవ్వత్ రాజు,సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా 45వ బిజెపి ఆవిర్భావ దినోత్సవం



శక్తి కేంద్రం ఇంచార్జి పోతగాని గోపాల్ గౌడ్



**నాచారం,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం డివిజన్ పండిట్ దీన్ దయాళ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ పతకావిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోతగాని గోపాల్ గౌడ్ మాట్లాడుతూ జన సంగ్ నుంచి 1980,ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ,దీన్ దయాల్ ఉపాధ్యాయ,అటల్ బిహారి వాజపేయ్,ఎల్ కె.అద్వానీ ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించిందన్నారు.అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ,ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు.ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరువయ్యేలా అవసరమైన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ చంద్రమౌళి,రాజిరెడ్డి,యోగేశ్వర్ రెడ్డి, అన్వార్ భాయ్,గంధమల్ల గోపి,వేణుగోపాల్ రెడ్డి, మోర నర్సింహా రెడ్డి,క్రాంతి కుమార్, సురేష్, కృష్ణ,అల్లాం భాయ్,మంజులవాణి,ఇతర నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

## ఆరవ వార్డులో చలివేంద్రం ప్రారంభం






**కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పుట్టి సందీప్ తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు..**

**సందీప్ ను అభినందించిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు..**

**రామాయంపేట,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని 6 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పుట్టి సందీప్ తల్లి పుట్టి బాలమని జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చలివేంద్రాన్ని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ సరాఫ్ యాదగిరి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుప్రభాత రావు మాట్లాడుతూ... సందీప్ ఏర్పాటుచేసిన చలివేంద్రం వేసవికాలం ముసే వరకు కొనసాగాలని అన్నారు.తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా ముందుకు వచ్చి పట్టణంలో ఆయా వార్డులలో చలివించాలని ఏర్పాటు చేస్తే వేసవికాలం ప్రజల దాహార్తి తీరు తుందన్నారు. దేశంలో పార్టీ తరపున ఎప్పుడు అండగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం పుట్టి సందీప్ మాట్లాడుతూ. ప్రజలకు కొంతమే రకైన దాహార్తి తీర్చిన తృప్తి కలుగుతుంద న్నారు.అలాగే వార్డుకు చెందిన మహిళలు, వృద్ధులు, చిన్నారులు బస్సులు, ఆటోల కోసం బస్టాండ్ లేకపోవడం వల్ల ఎండలో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో ఇక్కడ బస్టాండ్ నిర్మించడా నికి శంకుస్థాపనలు జరిగిన పూర్తి కాలేదు అన్నారు.ఈ విషయాన్ని ఎమ్మెల్యే రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. త్వరలోనే ఇక్కడ బస్టాండ్ నిర్మాణం జరిగిందని తాత్కాలికంగా రెండు కూర్చోవడానికి పలక చేర్లతో తాత్కాలికంగా బస్టాండ్ ఏర్పాటు చేసుకు న్నామని,త్వరలోనే బస్టాండ్ పూర్తవుతుందని పూర్తయ్యేవరకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## శ్రీ లక్ష్మీ గణపతి నాగదేవతాలయంలో ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం





**ఉప్పల్,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** ఉప్పల్ సౌత్ స్వరూపనగర్ శ్రీ లక్ష్మీ గణపతి నాగ దేవత ఆలయంలో శ్రీ సీతారాము చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ ఉత్సవ కార్యనిర్వా కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం సుమారు 2000 మంది భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సౌత్ స్వ-రూప్ నగర్ పెద్దలు,ఆలయ ధర్మకర్తలు నామా విశ్వనాథం కృష్ణయ్య బండ్ల కృష్ణ, శివప్రసాద్, మహేష్ కుమార్,శ్రవణ్ కుమార్ గౌడ్ భరత్, శంకర్, అనిల్ నామా కార్తీక్ ఐలేష్ గురుమూర్తి, పంజాల వెంకటయ్య ఉమా వరుణ్ కుమార్ రాళ్ళ పల్లి శివ నామా కార్తీక్, అనిత దిండి ప్రతాపరెడ్డి బర్ల కృష్ణ లతోపాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ సీతారామకల్యాణ మహోత్సవాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీ రామనవమి సందర్భంగా మల్లాపూర్ డివిజన్ లోని జనప్రియ టౌన్షిప్ శ్రీ గణపతి దేవాలయం, కేఎల్.రెడ్డినగర్ లోని శ్రీ ఆంజనేయ దేవస్థానం,గ్రీన్హిల్స్ కాలనీలోని శ్రీ గణేష్ సాయిబాబా దత్తాత్రేయ దేవస్థానం,నాగలక్ష్మినగర్ నందీశ్వరాలయం, మర్రిగూడెం, నాగలక్ష్మినగర్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో కాలనీ,దేవస్థాన కమిటి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు,స్థానిక వాసులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** శ్రీరామనవమి పండగ సందర్భంగా మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గంలోని సీతారామ కాలనీ, హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ వన్ రాఘవేంద్రకాలనీ, బాలాంజనేయ స్వామి దేవాలయం,ఉప్పల్ ఎక్స్ రోడ్ గణేష్ నగర్ కాలనీ,వెంకటరెడ్డినగర్ కాలనీ,కట్ట మైసమ్మ, రామంతపూర్ చిలకనగర్ ఆంజనేయ స్వామి దేవాలయాలలో శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ముదిరాజ్,మించ కృష్ణగౌడ్,రంగ భాస్కర్ గౌడ్,లింగంపల్లి ప్రభాకర్,కరిపే సంతోష్,హరి లక్ష్మణ్ ఇతర పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## చిలుకానగర్ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం..



**చిలుకానగర్,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీరామ నవమి సందర్భంగా హరిహర క్షేత్రం చిలుకానగర్ శివాలయం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ నిర్వహణ అధ్యక్షుడు పాల్వంచ విఠల్ ఆధ్వర్యంలో అత్యంత రమనీయంగా కన్నుల పండుగగా ఎంతో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో చిల్కానగర్ అశేష భక్త జనావళి తరలివచ్చి విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు,ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దాసరి కృష్ణ, బూర్గుల రమేష్,దేవసాని బాలచందర్,జెల్లి మోహన్,ఓర్సు శేఖర్, సంగి స్వామి యాదవ్,తిరుపతి సత్యనారాయణ,చాతరాసి సిద్దిరాజు పంతంగి అమృత రావు,గోనె అంజయ్య, బోడ విద్యాసాగర్, నాగార్జున మాస శేఖర్,కొంపల్లి బాలరాజ్,మొట్టె రమేష్,మొట్ట పున్నంరాజు,డాక్టర్ అశోక్,చంద్రయ్య, వాసు,గోపాల్ రెడ్డి,జై భాస్కర్ రెడ్డి, గూడ శ్రీశైలం వెంకట్ రెడ్డి మల్లేష్ కృష్ణారెడ్డి,కిరణ్ కుమార్, గౌరయ్య, రామచందర్ పిట్టల నరేష్ కొంపల్లి రవీందర్,కావాలి నరసింహ,ఉదయ్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపిన నాతర స్వామి దంపతులు





**బెల్లంపల్లి,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీ రామ నవమి సందర్భంగా శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.నిర్వహణ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి సంధ్యారాణి, దంపతులు శ్రీ రాముల వారి తరఫున అప్పల లక్ష్మి – చంద్రశేఖర్ దంపతులు సీతమ్మ వారి తరఫున ఇరు కుటుంబాలు సీతారాముల వివాహ మహోత్సవంలో ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ వేద మంత్రాలతో భాజా భజంత్రాలతో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగింది. బెల్లంపల్లి శాసనసభ సభ్యులు గడ్డం వినోద్ ఆదేశానుసారంగా ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.ఈ కార్యక్రమంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ అన్నదాన కార్యక్రమానికి అప్పల లక్ష్మీ చంద్రశేఖర్ దంపతులు 150 కిలోల రైస్ 30 కిలోల పెరుగు ఇవ్వడం జరిగింది.సిరా ప్రసాదం కొరకు 10 కిలోలకు అయ్యే సామాను మొత్తం వేల్పుల రవి అందజేశారు.మిగతా ఏర్పాట్లన్నీ శ్రీబుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయ నిర్వహణ అధికారి బాపురెడ్డి ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాలతో కారుకూరి రాంచందర్ ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ నాయకులు దూడం మహేష్ సోమగూడెం,తోకల మల్లేష్, భామండ్లపల్లి భరత్,కన్నాల గ్రామపంచాయతీ నాయకులు దగ్గరుండి భక్తులకు ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు పర్యవేక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవాలకు హాజరైన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్





**ఉప్పల్ ,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం చిల్కానగర్,ఉప్పల్ డివిజన్లో వివిధ కాలనీలలో బస్తీలలో ఆలయాలలో అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిగాయి. సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్,జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.చిల్కానగర్ డివిజన్లోని జిఈ క్యాపిటల్ అభయాంజనేయ స్వామి ఆలయం, సీతారామ కాలనీ రామాలయం,ధర్మపురికాలనీ సాయిబాబా ఆలయం,రాఘవేంద్రనగర్ కాలనీ అమ్మవారు ఆలయం,చిల్కానగర్ రామలింగేశ్వర స్వామి ఆలయం,బీరప్ప గడ్డ రామాలయం ఉప్పల్ బాలాంజనేయ స్వామి ఆలయం, కళ్యాణపురి నాగదేవత ఆలయం,సాయిరాంనగర్ కాలనీల దేవాలయాల్లో జరిగిన సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలకు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ టిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు కలిసి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్, మహమూద్,ముద్రం శ్రీనివాస్ యాదవ్, ఫోటో బాలు,శ్యామ్,కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,కౌశిక్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# దార కళ్యాణి అధ్యక్షతన ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**బెల్లంపల్లి,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి పట్టణంలోని పాత బస్టాండ్,రైల్వే స్టేషన్ దగ్గర భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారతీయ జనతా పార్టీ కుటుంబ సభ్యులందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే పార్టీ వ్యవస్థాపకులను,కార్యకర్తలు చేసిన త్యాగాలని స్మరించుకోవడం మన కర్తవ్యం అని అన్నారు. భారతీయ జనతా పార్టీ దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తుందని అలాగే ఒక్కో కార్యకర్త 100 మందితో సమానమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ కుమార్,జిల్లా కౌన్సిల్ సభ్యుడు శణిగారపు శ్రావణ్, సీనియర్ నాయకులు బుల్లెట్ల కేశవరెడ్డి,ఉప్పుల మోహన్, జిల్లా కార్యదర్శి కోయల్కర్ గోవర్ధన్, తాండూర్ మండల ఇంచార్జ్ మద్దర్ల శ్రీనివాస్,ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్,యువ నాయకుడు కునిరాజుల అరవింద్ పుల్లూరి రాము, తోటపల్లి ఓం సాయి,గర్రెపల్లి రాకేష్,కొండా శ్రీకాంత్, గంపల చంద్రమౌళి,పోత రాజుల శంకర్,ఏనుగు నరేష్, పాంచాల శ్రీనివాస్,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం.





**శివంపేట,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అతి ప్రాచీన పురాతన దేవాలయమైనటువంటి శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితులు గ్రామ పురోహితులు శాస్త్రుల వామన్ శర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో భాజ భజంత్రీలతో కన్నుల పండుగగా,దీదివ్యమానంగా, శోభాయమానంగా నిర్వహించడం జరిగింది.అలాగే అన్నదాన కార్యక్రమాన్ని మండల ప్రెస్ క్లబ్ సభ్యులు అబ్దుల్ అజీజ్, వడ్ల గోవింద్,శెట్టిపల్లి వెంకటేష్,దొడ్ల సంతోష్,సానే ఆనంద్,షబ్బీర్,వడ్ల గణేష్,పబ్బ సందీప్,బుర్ర ఆంజనేయులుగౌడ్,శేరిపల్లి నరేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కల్యాణానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేశారు.అన్నదాన కార్యక్రమాన్ని పేద పండితులు పురుషోత్తమ శర్మ,వామన్ శర్మ ప్రారంభించడం జరిగింది.

## చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం..

డాక్టర్ బాలు.



**కామారెడ్డి,ఏప్రిల్ 06( సూర్యరేఖ)**తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడుదామని రక్త దాతల సమూహ ఫౌండర్ ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు అన్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో ఈనెల 14వ తేదీన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.రక్తదాన శిబిరానికి సంబంధించిన కరపత్రాలను తాడ్వాయి మండల కేంద్రంలో విడుదల చేశారు.తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని,వేసవికాలం కావడం వలన వారికి కావలసిన రక్త నిల్వలు లేకపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారి ప్రాణాలను కాపాడడం కోసం అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని దానం చేసి ప్రాణదాతలు కావాలని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని బాలు అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జమీల్ హైమత్, వెంకట రమణ,వెంకటరెడ్డి,బండారు సంజీవులు, శివాజీ సంజీవులు,అఖిల్ రావు, మహిపాల్,చిరంజీవి, నరేష్,సంతోష్, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర







**మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్**

**ఉప్పల్,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కోర్డినేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ పాద యాత్ర ప్రారంభానికి ముందు, వారు గాంధీ, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి,ఘనంగా నివాళు లర్పించారు.వారి ఆశ యాలను స్మరించు కుంటూ,రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక,ఇది మన దేశాన్ని ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు నడిపే దీపస్తంభం,అలాంటి రాజ్యాంగాన్ని రక్షించడం ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత" అని అన్నారు.ఈ పాదయాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్గించి రాజ్యాంగ విలువల పట్ల అవగాహన పెంచే ఉద్దేశంతో చేపట్టబడిందని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా రాజ్యాంగ విలువలపై జరుగుతున్న దాడులను ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువజన సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీజీ సుదర్శన్, దంతూరి రాజు,బొంగోని ఉమేష్, నెమలి అనిల్, కోయగూర బాలరాజ్,ఎస్ వి.కిట్టు శైలజ,సునీత, అఖిల,సోనీ,లక్ష్మి,ఇగ్రోత్ బాను,ఇంతియాజ్ బేగం ఫాస్సిద్దున,అక్బర్ పాషా,జమిళ బేగం,జానీ పాషా,రాజేష్,శివ అహ్మద్, అన్వార్, రవి, రత్న,ఫెరోజ్, నందు లాల్,మనోహర్, శ్రీకాంత్ రెడ్డి,రాహుల్,సాయి, వినేష్,జయంత్, పర్వీజ్, మణిదీప్, గణేష్, విక్కి, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం





**ఉప్పల్,ఏప్రిల్ 06 (సూర్యరేఖ)** శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా డా. ఏ.ఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ శ్రీ శివసాయినగర్ శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణంలో కుందనపల్లి బాలమణి నరసింహ దంపతుల ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.వరుడు తరుపున కుందనపల్లి బాలమణి నరసింహ,దంపతులు స్వామివారి ఊరేగింపుతో మండపానికి తీసుకొచ్చారు. వధువు తరపున వాలేటి ప్రసన్న కుమారి జనార్దన్ రావు, దంపతుల తరపున అమ్మవారిని ఊరేగింపుతో మండపం తీసుకొచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ. శ్రీరామనవమి జమ్మిగడ్డ ప్రాంతంలోని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం వద్ద 6 సంవత్సరాల నుండి శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం జరిపిస్తున్నామని తెలిపారు.వచ్చిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.శ్రీరామ కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ప్రజ్జురి పావని మణిపాల్ రెడ్డి,కాప్రా డివిజన్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కాసం మైపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమారస్వామి, రేగళ్ల సతీష్ రెడ్డి,షేర్ మన్నెమ్మ అతిధి రాజు బాలానర్సింహ మాట్లగిర చిన్నారావు ప్రమోద్ కాలనీవాసులు మిలట్రీ సత్యనారాయణ ముత్యాలమ్మ ఆలయ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ గురు స్వామి,కాలనీ అధ్యక్షులు జానకి రాములు, ప్రధాన కార్యదర్శి, ప్రసాద్ డి.నరసింహ వెంకట్ రెడ్డి మహేష్, మొగులయ్య,రామచందర్, రాజు శ్రీనివాస్ జోగారావు,సుబ్బారావు,నాగేశ్వర్ రెడ్డి ప్రకాష్ రాంబాబు, పాపరావు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ క్యాలెండర్ ఆవిష్కరణ..

**నిజాంపేట,ఏప్రిల్06(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో సీత రామచంద్ర మూర్తి కళ్యాణ మహోత్సవం పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ,జిపి స్వామి,శనగపల్లి తిరుపతి,బూరుగుపల్లి శివకుమార్,డాక్టర్ యాదగిరి,అంజయ్య,మల్లేశంగౌడ్,యాద గౌడ్,తిరుపతిగౌడ్, విశ్వేశ్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం..



**నిజాంపేట,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ...అనతి కాలంలో బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ గా అవతరించిందని,రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో అధికారం కోసం కృషి చేస్తామన్నారు.జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ...బీజేపీలో ప్రతి కార్యకర్త వాజీపేయి, దీన్ దయాల్ శర్మ,శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను నెరవేర్చాలని,పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందన్నారు. అనంతరం చల్మెడలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ నరేష్ మహంకాళి,కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ రమేష్,మండల ఉపాధ్యక్షులు సిద్దారంరెడ్డి, బూత్ అధ్యక్షులు శ్రీకాంత్,మహేష్,మధు,కుమార్,బాజా అంజయ్య, మ్యాకల రమేష్,సందీప్ గౌడ్, మధు,జీవన్ రెడ్డి,శ్రీకాంత్, నవీన్, ప్రశాంత్,పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే బలమైన పార్టీగా బిజెపి

**జిల్లా అధ్యక్షులు. నీలం చిన్న రాజులు**



**కామారెడ్డి,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ 46 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు నీలం చిన్న రాజులు పార్టీ జెండాను ఎగరవేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. భారతదేశంలోనే బలమైన పార్టీగా భారతీయ జనతా పార్టీ ఎదిగిందన్నారు రాబోయే కాలంలో రాష్ట్రం సురక్షితంగా సుభిక్షంగా అభివృద్ధి పథంలో నడపాలంటే భారతీయ జనతా పార్టీతో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయ డంక మోగిస్తుందని ఆయన అన్నారు.రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీపై ప్రజల్లో నమ్మకం పెరిగిందని,ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం భారతదేశానికి సుపరిపాలన అందిస్తుందని నీలం చిన్న రాజులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరేందర్ రెడ్డి, రవీందర్రావు,స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్,అసెంబ్లీ కన్వీనర్ లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్,నాయకులు రవీందర్,విట్టల్, నరేందర్, వేణు, భరత్,సంతోష్ రెడ్డితోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్**



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ అన్నారు.ఆదివారం పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ డివిజన్ లోని అన్ని బూతులలో పార్టీ జెండా ఎగరవేశారు.పార్టీ స్థాపించి 45 ఏళ్లు అయిన సందర్భంగా అత్తాపూర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ మాట్లాడుతూ...బీజేపీ పార్టీ కేంద్రంలో అధికారంలో ఉండటంతో అనేక కార్యక్రమాలకు శ్రీకారంచుట్టడం జరిగిందన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ బీజేపీ పటిష్టతకు మరింత శ్రమించాలన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి కార్యదర్శి, కొమరయ్య,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సుధాకర్,విజయ్ కుమార్,నల్లింగ్ రమేష్,జయానంద్ రెడ్డి,రావుల జగన్,సిద్దేశ్వర్,పొట్ట హరినాథ్,పి వెంకట్ రెడ్డి,కిట్టు రాజు,పైల్వాన్ శ్రీకాంత్ చారి,భరత్,విజయ్,స్వామి,సాయి యాదవ్,అరుణ్,శివ,శేఖర్,శెట్టి అనిల్,సరిత,స్టార్ చిన్న, బాలకృష్ణ, అను రాధ,భరత్,అఖిల్,విజయ రెడ్డి,కృష్ణవేణి,గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయు ఆధ్వర్యంలో బీటీ రణదీవే వర్ధంతి వేడుకలు




**రామకృష్ణాపూర్,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** భారత కార్మిక ఉద్యమ నిర్మాత బీటి రణదివే వర్ధంతి వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం రామకృష్ణాపూర్ లోని యూనియన్ కార్యాలయంలో రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు సాంబారు వెంకటస్వామి ఆల్లి రాజేందర్,లు మాట్లాడుతూ... ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం వారి న్యాయమైన డిమాండ్ల కోసం రాజీలేని ఉద్యమాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు.బీటీ రణదీవే దేశ వామపక్ష ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన కార్మిక ఉద్యమ సారధి అని కొనియాడారు.కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం అన్ని కార్మిక సంఘాలను ఏకతాటి పైకి తీసుకువచ్చి ఐక్య పోరాటాలకు నెలవుగా ఉండాలనే ఉద్దేశంతో సిఐటియును స్థాపించడం జరిగిందని తెలిపారు.సిఐటియు స్థాపన అనంతరం జరిగిన మొదటి జాతీయ సమ్మెను ముందుండి విజయవంతం చేయడంలో ఆయన చేసిన కృషిని మరువలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య,సిహెచ్పీ పిట్ సెక్రటరీ అయిందాల శ్రీనివాస్, కేకే -5 సెక్రటరీ సంకె వెంకటేష్ ,వర్క్ షాప్ పిట్ సెక్రటరీ భరత్,సివిల్ ఫిట్ సెక్రటరీ అంగడి రాజ్ కుమార్,కాసిపేట 2 పిట్ సెక్రటరీ బుద్దే సురేష్,శ్రీనివాస్ ఏరియా హాస్పిటల్ పిట్ సెక్రటరీ పసుపునూటి శ్రీకాంత్,కెకె డిస్పెన్సరీ పిట్ సెక్రటరీ పంగ మల్లేష్,శ్రీకాంత్ కాసిపేట్ 1 అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ నాగవెల్లి శ్రీధర్,సీనియర్ నాయకులు అలవాల సంజీవ్,అర్గనైజర్లు ఆదర్శ్ ధరిశెట్టి సురేష్,లింగాల ఆధారంగా చేసుకొని రమేష్, కలువల శ్రీనివాస్,రాజ్ కుమార్, మనోజ్, అరుణ్, రాంబాబు,తాజుద్దీన్,అల్వాల అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లి మేడి బావి శ్రీ రామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి**





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి మేడి బావి వద్ద శ్రీ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి.ఆదివారం శివరాంపల్లికి చెందిన స్వర్గీయ సదాల చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు ఆనవాయితీగా నిర్వహించే శ్రీరామనవమి వేడుకల్లో గ్రామస్తులు సమిష్టిగా ప్రతి ఏడాది శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.ఈ కళ్యాణ ఉత్సవంలో డాక్టర్ మల్లెల సూర్యచరణ్ రెడ్డి, అశ్విని రెడ్డి దంపతులు కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో పట్లోల కార్తీక్ రెడ్డి,గ్రామ ప్రజా పొదుపు సంఘం అధ్యక్షులు మల్లెల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పెద్దలు శాగ ప్రతాపరెడ్డి,పెండ్యాల చంద్రమోహన్,రావి చెట్టు యాదిరెడ్డి,పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం









**నిజాంపేట,ఏప్రిల్ 06(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆయా గ్రామాలలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శ్రీరామదళ్ యూత్,గ్రామస్తుల సహకారంతో సీతారాముల విగ్ర ఉత్సవాలను భక్త భజన సంకీర్తనలతో ఊరేగింపుగా తీసుకువచ్చి సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం శ్రీరామ్ దళ్ యూత్ గ్రామస్తుల సహాయ సహకారాలతో సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకుంటామని తెలిపారు.ఈ కళ్యాణ మహోత్సవంలో గ్రామ మహిళలు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో సీతారాముల కళ్యాణం తిలకించారని ఆ స్వామి వారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలపై ఉండాలని స్వామివారిని వేడుకున్నామన్నారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమంతో పాటు పానకాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామ్ దళ్ యూత్ సభ్యులు,భజన కళ మండలి సభ్యులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్‌లో ఘనంగా శ్రీ రామనవమి వేడుకలు..



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించుకున్నారు.రాంబాగ్ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శ్రీ రామ చంద్ర భక్త సమాజం రాంబాగ్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు,వేలాది సంఖ్యలో భక్తులు స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చీమ్నపూర్ లో సావిత్రబాయి పూలే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**అందోల్,ఏప్రిల్06(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం చీమ్నాపూర్ రాయికోడ్ శివారులో సావిత్రబాయి పూలె క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహణకు ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని రాయికోడ్ మండలం ముదిరాజ్ సంగం అధ్యక్షులు రాజు ముదిరాజ్ అన్నారు.ఈ మేరకు స్థలాన్ని పరిశీలించి జేసీబీ ట్రాక్టర్లతో చదును చేయించారు.దాతల సహకారంతో ఈ నెల 13 వ తేదీన డ్రా తీయడం జరుగుతుందన్నారు. 14 వ తేదీన ఉదయం 9.30 గంటలకు క్రీడా ప్రారంభం కానుందన్నారు.ఆటలో పాల్గొనే జట్లకు టోర్నమెంట్ నిర్ణయించిన మేరకు సభ్యత్వం కోసం రూ.5100 చెల్లించాలన్నారు.ఆటకు వచ్చిన ప్రేక్షకులకు క్రీడాకారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు.జిల్లాలోని అన్ని మండలాలు,గ్రామాల జట్లకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు.గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.లక్ష,రన్నర్ జట్టుకు రెండవ బహుమతి రూ.50 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మంచి ప్రోత్సహకం ఇవ్వబడునన్నారు.ఆసక్తి కలిగిన వారు ఫోన్ నెంబర్ 9640090578, రాజు ముదిరాజ్ 9010065512,హైమద్ 9949027363,డేవిడ్ 9440629383లలో సంప్రదించాలన్నారు.

## పాదయాత్ర విజయవంతం చేద్దాం

**నౌ సి లాల్ నాయక్**



**కామారెడ్డి,ఏప్రిల్06 (సూర్య రేఖ)** రాజ్యాంగ పరిరక్షణ కోసం పాదయాత్ర చేస్తున్న మహమ్మద్ అలీ షబ్బీర్ ఆలీకి సంఘీభావం తెలిపి పాదయాత్ర విజయవంతం చేద్దామని మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నౌ సి లాల్ నాయక్ మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పాదయాత్రలో భాగంగా మాచారెడ్డి ఫార్వర్డ్ రోడ్డు నుండి గ్రామపంచాయతీ వరకు రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో షబ్బీర్ అలీ పాల్గొంటారని అనంతరం రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణీ చేసి షబ్బీర్ అలీ ఫంక్షన్ హాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు.తర్వాత మాచారెడ్డి దళితవాడలో సన్న బియ్యం సహా పంక్తి భోజనం చేస్తారని తెలిపారు. కావున మాచారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని నౌసి లాల్ నాయక్ తెలిపారు.

# శ్రీరామ నామస్మరణతో మారుమోగిన కామారెడ్డి

**కామారెడ్డిఏప్రిల్ 06(సూర్యరేఖ)** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.శ్రీరామ నామస్మరణతో మారుమోగింది జగదభిరాముడైన శ్రీ సీతారామ చంద్రమూర్తుల కళ్యాణాన్ని భక్తజన కోటి కనులారా తిలకించి పులకించింది కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎన్జీవోస్ కాలనీలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు రామాలయంలో జరిగిన సీతారాముల కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకించారు. ఆడపడుచులు పెద్ద ఎత్తున ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. పలు దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్,తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీత రాముల వారి ఆశీస్సులు ఎల్లారెడ్డి నియోజక వర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు గాంధారి మండలం రామ్ లక్ష్మణ్ పల్లి గ్రామంలో సీతారామ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి సీతారాముల వారి



ఆశీస్సులు ఎమ్మెల్యే మదన్మోహన్ తీసుకున్నారు కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి, రామాల యంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయానికి ప్రత్యేక అలంకరణ చేసి విగ్రహమూర్తులకు అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవుని పల్లిలో సీతారాముల కల్యాణాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. పురోహితుల ఆధ్వర్యం లో వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య సీతారాముల కల్యాణాన్ని అశేష భక్తజన సందేశం లో సీతారాముల విశిష్టతను తెలియజేస్తూ ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ నియోజక వర్గ కేంద్రంలో శ్రీరామ సందర్భంగా సీతారాముల విగ్రహమూర్తులకు అభిషేకం అర్చకుల వేదమంత్రాల నడుమ స్వామివారికి అభిషేకం చేశారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో హిందూ వాహిని ఆధ్వర్యంలో ఆరు గంటలకు శోభాయాత్ర నిర్వహించారు. వేలాదిమంది భక్త జన సందోహం మధ్య ఈ ర్యాలీ అంగరంగ వైభవంగా జరిగింది.

# శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ ఇంచార్జ్ పి.కార్తీక్‌రెడ్డి





**మణికొండ,ఏప్రిల్06(సూర్యరేఖ)** శ్రీ రామనవమి వేడుకలను పురస్కరించుకొని వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో అలకాపుర్ రోడ్డు నంబర్ 25లోనీ ఎంజి పార్క్,తిరుమల హిల్స్ గోల్డెన్ టెంపుల్,పైప్ లైన్ రోడ్డు మణికొండ క్వార్టర్స్ హనుమాన్ దేవాలయం,ఎంప్లాయీస్ కాలనీ కమ్యూనిటి హాల్,అంజలీ గార్డెన్ ఆంజనేయ స్వామి ఆలయం,పంచవటి కాలనీ,శ్రీ సీత రామాలయ స్వామి దేవాలయం,ఎల్ఐసీ కాలనీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం,తదితర దేవాలయాలలో స్వామి వారి కల్యాణ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పి.కార్తీ క్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ...రాముల వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, కుంబ గళ్ళ ధనరాజ్,గుట్టమీది నరేందర్ రూపారెడ్డి,అందె లక్ష్మణ్ రావు,ముత్తంగి లక్ష్మయ్య, సంగం శ్రీకాంత్, రామసుబ్బారెడ్డి,కిరణ్ యాలాల, రాజేంద్ర ప్రసాద్ విజయలక్ష్మి,బుద్ధోలు బాబు, భాను చందర్ సుమ నళిని,మహేందర్,బొడ్డు శ్రీధర్ తిరుపతి మనేష్, శేఖర్,బిందు,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చూపు..బీజేపీ వైపు

**దేశ శ్రేయస్సు కొరకు స్థాపించిన పార్టీ బీజేపీ పార్టీ..**
**బీజేపీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 06** ప్రజలు భారతీయ జనతాపార్టీని పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్ పార్టీ కార్యాలయం లో డివిజన్ అధ్యక్షుడు ఆడికే జనార్ధన్ ఆధ్వర్యంలో పద్మశాలిపురం,టీఎన్జీవోఎస్ కాలనీ, పలు బస్తీలలో బీజేపీ స్థాపన దినోత్సవంను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. బీజేపీ అధికారంలోకి వచ్చి ఎన్నో సంస్కరణలు చేసిందని అన్నారు.బీజేపీ పార్టీ ప్రజల్లో సానుకూల భావన రోజురోజుకు పెరుగుతుందన్నారు. ప్రధానిగా మోడీ తీసుకువస్తున్న నూతన చట్టాలకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నట్లు వివరించారు. జన సంగ్ నుంచి 1980, ఏప్రిల్ 6 న శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్‌పేయి,ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీగా అవతరించింద న్నారు.



అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందనీ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నవారు మురళీధర్ రెడ్డి,నర్సిరెడ్డి,జగన్,చెన్ రెడ్డి బుచ్చిరెడ్డి, లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి,కృష్ణారెడ్డి, రామకృష్ణ, రాపోలు భూపతిరెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేగుంటలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చేగుంట,ఏప్రిల్06(సూర్యరేఖ)** బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేగుంట మండల అధ్యక్షులు చింతల భూపాల్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ జెండా ఆవిష్కరణ నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ..అనతి కాలంలో బీజేపీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిందని,రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలిచి తెలంగాణలో అధికారం కోసం కృషి చేస్తామన్నారు.బీజేపీలో ప్రతి కార్యకర్త వాజీపేయి,దీన్ దయాల్ శర్మ,శ్యాం ప్రసాద్ ముఖర్జీల ఆశయాలను నెరవేర్చాలని,పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని అన్నారు.కచ్చితంగా రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం వస్తుందని,నరేంద్ర మోడీ దేశంలోని గొప్ప వారని పేర్కొన్నారు.అనంతరం పెద్ద శివనూర్ గ్రామంలో బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు కర్ణం గణేష్ రవికుమార్,దుబ్బాక అసెంబ్లీ కో కన్వీనర్ చిలకమర్రి గోవింద్,చేగుంట పట్టణ అధ్యక్షులు సాయిరాజ్,బిజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయిప్రసాద్,సీనియర్ నాయకులు బోగ రాజు,రఘువీర్, హరిశంకర్,జిల్లా ఉపాధ్యక్షులు బక్క సాయి బాబా,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద సుజాత,రఘుపతి,మండల పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య రవి,మండల ఉపాధ్యక్షులు కావేటి వెంకటేష్ యాదవ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు,మండల విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి,రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మండల అధ్యక్షులు సోమ సురేష్,నరసింహ గౌడ్,స్వామి నేత, మహేష్,నాగరాజు,నరేష్,రాజు,బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి,ఏప్రిల్06(సూర్య రేఖ)** నెన్నెల మండలం గంగారం గ్రామ అభయాంజనేయ స్వామి ఆలయంలో జరుగుతున్న సీతారాముల కళ్యాణ వేడుకల్లో ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు.ఆయనకు గ్రామస్థులు మంగళహారతులతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణోత్సవం తిలకించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజలు సుఖశాంతులతో ఉండాలని నియోజక వర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి.హరీష్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



**తుర్కయంజాల్,ఏప్రిల్06(సూర్యరేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో శ్రీ రామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ సూరజ్ నగర్ కాలనీలోని ఆంజనేయ స్వామి దేవాల యం వద్ద నిర్వహించిన శ్రీ రాముని కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్,టె స్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సుదర్శన్ రెడ్డి తదితరులు




# కాబోయే భార్యతో అక్కినేని అఖిల్.. పెళ్లి కళ వచ్చేసిందా?

టాలీవుడ్‌లో అక్కినేని హీరో అఖిల్ ఏజెంట్ మూవీ తర్వాత ఎలాంటి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేయలేదు. 2023లో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఇటీవలే ఓటీటీలోకి వచ్చేసింది. బాక్సాఫీస్ వద్ద ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో ఓటీటీ రిలీజ్ కూడా ఆలస్యమైంది. ఈ చిత్రంలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. అఖిల్ ప్రస్తుతం ఎలాంటి ప్రాజెక్ట్ ప్రకటించకపోవడంతో ఫ్యాన్స్ కాస్తా నిరాశకు గురవుతున్నారు. అయితే త్వరలోనే అఖిల్ బర్త్ డే సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేయనున్నట్లు నిర్మాత నాగవంశీ ఇప్పటికే ట్విటర్ ద్వారా హింట్ ఇచ్చాడు. ఇక సినిమాల సంగతి పక్కనపెడితే.. అఖిల్ త్వరలోనే వివాహబంధంలోకి అడుగు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే తన ప్రియురాలు జైనాబ్ రావ్‌జీతో ఎంగేజ్‌మెంట్ కూడా చేసుకున్నారు. ఈ ఏడాది మార్చిలోనే పెళ్లి పీటలెక్కుతారని టాక్ వినిపించింది. కానీ అలా జరగలేదు. దీంతో మరోసారి టాలీవుడ్‌లో అఖిల్ పెళ్లి ఎప్పుడనే విషయంపై చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో త్వరలోనే పెళ్లి చేసుకోబోయే అఖిల్, జైనాబ్ జంటగా కనిపించారు. హైదరాబాద్ విమానాశ్రయంలో ఒకరి చేయి ఒకరు పట్టుకుని సందడి చేశారు. ఇది చూసిన నెటిజన్స్.. చూడ ముచ్చటగా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. అలాగే వీరి పెళ్లి పనులతో బిజీగా ఉన్నారేమో అంటూ పోస్టులు పెడుతున్నారు. వీరిద్దరు జంటగా వెళ్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అఖిల్ పెళ్లిపై చర్చ మొదలైంది. అయితే ఈనెల 8న అఖిల్ పుట్టినరోజు కావడంతో సెలబ్రేట్ చేసుకునేందుకు వెళ్లారా? అని మరికొందరు చర్చించుకుంటున్నారు.




Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,